క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



చెన్నారావుపేట: మండలంలోని కాల్‌నాయక్ తండాలో శశి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింధూరరెడ్డి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ రజిత, వీరన్న నాయక్, పంచాయతీ కార్యదర్శి వికాస్, కారోబర్ తిరుపతి, సిబ్బంది వీరూ, సార్కీ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్‌గా కుమారస్వామి



సంగెం: మండలంలోని ఎల్గూర్ రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్‌గా గవిచర్ల గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఎక్సైజ్ దాడులు.. ఇద్దరి అరెస్ట్

వర్ధన్నపేట: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నీలగిరి స్వామి తండా, డీసీ తండా, గుబ్బేటి తండాల్లో అధికారులు, సిబ్బంది గురువారం దాడులు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆ శాఖ సీఐ ఎం.స్వరూప తెలిపారు. నిందితుల నుంచి 10 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఆమె చెప్పారు. దాడుల్లో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌చందర్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

దుగ్గొండి: మండలంలోని తొగర్రాయి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల్ సెట్ రాయనున్న 4వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి గురువారం స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేసి మాట్లాడారు. ఏటా పాఠశాల నుంచి 30–40 మంది విద్యార్థులు సీట్లు సాధిస్తుండడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, పాలకుర్తి మల్లయ్య, వడ్డెపల్లి పద్మశ్రీ, ఈదుల వీరస్వామి, ఓదెల నీరజ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడోత్సవాలు

నల్లబెల్లి: నేటి (శుక్రవారం) నుంచి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తామని ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ముగ్గుల, వ్యాసరచన పోటీలుంటాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 9177462008లో సంప్రదించాలని కోరారు.

'జీఓ నంబర్ 55 రద్దు చేయాలి'

వర్ధన్నపేట: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వంద ఎకరాల భూమిని హైకోర్టు భవన నిర్మాణాలకు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 55ను రద్దు చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దపాక రవీందర్ కోరారు. వంద ఎకరాల్లో ఆగ్రో బయో డైవర్సిటీ పార్క్‌లో ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను దశాబ్దాలుగా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు.

నివాళి

నర్సంపేట: పట్టణానికి చెందిన చిట్యాల రాములు బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా అతడి మృతదేహానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, 13వ వార్డు ఇన్‌చార్జ్ మురళి, 14వ వార్డు అధ్యక్షుడు బాబా, 13వ వార్డు అధ్యక్షుడు కొల్లూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడకు చెందిన భూక్య సాలమ్మ మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని, రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, నాయకులు రాజేందర్, ముత్యం భద్రయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడికి..

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన సీపీఐ నాయకుడు దొంతరబోయిన యాకయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు మునిగాల వేణు గురువారం నివాళులర్పించారు. తొలుత యాకయ్య మృతదేహానికి ఎర్రజెండా కప్పి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు గాజు యాకయ్య, ఆరెల్లి రవి, సహాయ కార్యదర్శి హైమద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



నర్సంపేట : శ్రీచైతన్య స్కూల్‌లో వేడుకలు



రాయపర్తి : లహరి పబ్లిక్ స్కూల్‌లో..



పర్వతగిరి విజ్‌డమ్ పాఠశాలలో..



నర్సంపేట రూరల్: కమ్మపల్లి ప్రభుత్వ స్కూల్‌లో..



ఖానాపురం : వేడుకల్లో విద్యార్థినులు, టీచర్లు

నర్సంపేట: పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ నవీన్‌రావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏజీఎం రాంకీ, డీన్ రాజ్‌కుమార్, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జ్ రమేశ్, పీపీటీ ఇన్‌చార్జ్ శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో..

పట్టణంలోని గీతాంజలి హైస్కూల్‌లో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కుంజ శ్రీలేఖకు మొదటి, తవడబోయిన కవితకు ద్వితీయ, దుమ్మల హైమావతికి మూడో బహుమతి లభించాయి. అనంతరం పాఠశాల ఆవరణలో భోగి మంటలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, ఇన్‌చార్జ్ రాధ, పూర్ణచందర్, పవన్, రాజు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : కమ్మపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్దార్, ఉపాధ్యాయులు లక్‌పతి, వసంతరాణి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి: మండల కేంద్రంలోని విజ్‌డమ్ పాఠశాలలో రంగవల్లి, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లెడలో..

మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుతాపాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. డి.మమత మొదటి, అమృతవర్షిణి ద్వితీయ, రుచిత మూడో బహుమతి సాధించారు. ప్రిన్సిపాల్ జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, శ్రీలత, మూర్తి, నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, విజేందర్, ఏఓ ఏకాంబ్రం విజేతలకు బహుమతులు అందజేశారు.

రాయపర్తి: మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్, శ్రీమహాత్మా హైస్కూల్‌లో విద్యార్థినులతో ముగ్గులు వేయించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు రవిచందర్, శిబుపాల్, ఉపాధ్యాయులు ఎనగందుల సంతోశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, సబిత, భాగ్యలక్ష్మి, జ్యోతి, సమీన, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మావతి, సరస్వతి, జానకి, కళ్యాణి, సునీతదేవి, కవిత పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నోడల్ ఆఫీసర్, తదితరులు

చెన్నారావుపేట: సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ సరళ మాట్లాడారు. స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయుడు పి.రవి, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శేఖర్‌లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సన్మానించినట్లు తెలిపారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ మాట్లాడారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర, శ్యాంప్రసాద్, మండల అధ్యక్షుడులు బానోతు వెంకన్న, అజ్మీర స్వామి, వంగ సంతోశ్, ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, ప్రభాకర్‌రావు, పూజారి సురేందర్‌గౌడ్, భద్రయ్య, యాకయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



వర్ధన్నపేట: మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని పాన్, కిరాణా షాపుల్లో ఎస్సై ప్రవీణ్‌కుమార్, సిబ్బందితో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు చట్టరీత్యా నేరమన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సూచించారు.

పంటల సాగుపై విద్యార్థుల అధ్యయనం

గీసుకొండ : గొర్రెకుంట ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గొర్రెకుంట శివారులోని వ్యవసాయ క్షేత్రాలను గురువారం సందర్శించి పంటల సాగుపై అధ్యయనం చేశారు. రైతులతో పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడారు. వ్యవసాయ క్షేత్రాల సందర్శన, పంటల సాగుపై అధ్యయనంతో విద్యార్థుల్లో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు షాహిన్ సుల్తానా, పీఈటీ రఘువీర్, క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

గీసుకొండ : ఉన్నత విద్య అభ్యసించేందుకు అమెరికా వెళ్లనున్న మండల కేంద్రానికి చెందిన బండారు రవికుమార్‌కు ఊకలి హవేలీ సర్పంచ్ మొగసాని నాగదేవత సంపత్ గురువారం రూ.10 వేల సాయం అందించారు. కార్యక్రమంలో మరియపురం ఉపసర్పంచ్ కొడగాని చిరంజీవి, నాయకులు కొత్తగట్టు కోటేశ్వర్, బోయ రాజు, మండల నరేశ్, బండారు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్

నెక్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉండనుందని తెలిపారు. కొందరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నాం చేసేలా పొంతన లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధుతో దళితుల జీవితాలను మార్చుతానని ఊదరగొట్టి మోసం చేసిందని విమర్శించారు. దళితులను అడ్డు పెట్టుకొని దళితబంధు కోసం అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులకు ఆరు గ్యారంటీలు అమలు చేయనుందని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు ఈదునూరి దిలీప్, రామారపు రాము, బిర్రు కమలహాసన్, ఆరూరి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీఓల సంఘం కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి

నెక్కొండ: టీఎన్జీఓల సంఘం మండల కమిటీని గురువారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంఘం జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం వివరాలు వెల్లడించారు. అధ్యక్షుడిగా శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మీనన్‌రావు, కోశాధికారిగా మహేందర్, ఉపాధ్యక్షులుగా రాజు, యాకస్వామి, యాకూబ్, వనమ్మ, సంయుక్త కార్యదర్శులుగా మంజుల, రవిచందర్‌రెడ్డి, విజయ, శ్వేత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మొగిలి, సుభాశ్, రాజ్‌కుమార్, పాషా, కార్యవర్గ సభ్యులుగా సంజీవ, రెహ్మాన్, ఆనంద్, భాస్కర్, శ్రీదేవి ఎన్నికయ్యారని తెలిపారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో పని చేసి సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చడంలో ముందుండాలన్నారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

'కమ్యూనిటీ హాల్‌ను మహిళా సంఘాలకు కేటాయించండి'

సంగెం: మండలంలోని మొండ్రాయిలో నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీ హాల్‌ను గ్రామంలోని మహిళా సంఘాలకు కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతాళ్ల రమేశ్, జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేకర్ మాట్లాడారు. గ్రామంలో 25 ఏళ్ల క్రితం నాటి ఎమ్మెల్యే కొండా సురేఖ కమ్యూనిటీ హాల్ నిర్మింపజేయగా ఓ ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించుకున్నాడని తెలిపారు. సదరు భవనాన్ని కాపాడి గ్రామంలోని గ్రామైఖ్య, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఉపయోగపడేలా కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు, జిల్లా అధ్యక్షుడు కల్లపెల్లి ప్రణయ్‌దీప్, మొండ్రాయి సేవా సమితి నాయకుడు కక్కెర్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

నల్లబెల్లి: అవగాహన పెంచుకోవడం ద్వారానే ఎయిడ్స్‌ను నివారించగలమని డాప్కో డీపీఎం స్వప్న తెలిపారు. వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సందీప్ కళా బృందం ఆధ్వర్యంలో పాటలు, పల్లె సుద్దుల నాటకాలతో గురువారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలోని ప్రతీఒక్కరు ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష తగదన్నారు. కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ డీపీఆర్ జ్యోతి, లింక్ వర్కర్లు సామల వీరన్న, లింగన్న, కవిత, కళాకారులు కరుణాకర్, శంకర్, రజని, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో టెన్త్ కీలకం



నెక్కొండ: విద్యార్థి దశలో టెన్త్ కీలకమని ఎంఈఓ రత్నమాల తెలిపారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ రత్నమాల గురువారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. ఆల్ ఇన్ పుస్తకాలు చదివితే మెరుగైన ఫలితాలు సాధించగలరని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేశ్, ప్రధాన కార్యదర్శి బండి మోహన్‌రెడ్డి, కోశాధికారి అనబోతుల విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

దుగ్గొండి: మండలంలోని నాచనపల్లి, పానకల్ గ్రామాల్లో అయోధ్య అక్షింతలను స్థానిక భజన మండళ్లు, ఆలయ కమిటీ బాధ్యులు, అర్చకులు గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్చకుడు యాదగిరి రమేశ్ మూర్తి, సర్పంచ్‌లు పెండ్యాల మమత రాజు, బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు నాగరబోయిన మమత మోహన్, బండి జగన్, ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు జంగా రాజిరెడ్డి, బుస్సారి తిరుపతిరావు, భజన మండలి బాధ్యులు బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, బొమ్మగాని సదానందం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శం



అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సీఐ రవికుమార్, ఎస్సైలు

నర్సంపేట: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జీవితం యువతకు ఆదర్శమని టౌన్ సీఐ రవికుమార్ తెలిపారు. బొజ్జ తారకం ట్రస్ట్ జిల్లా కార్యదర్శి జన్ను సాంబయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవికుమార్ గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను సమాజంలోని ప్రతీఒక్కరు, ముఖ్యంగా యువత అధ్యయనం చేయాలని సూచించారు. అంబేడ్కర్ చేసిన త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌కు చెందిన లత రాజ ఫౌండేషన్ ముద్రించిన అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్న సాంబయ్యను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సైలు రాజు, రవికుమార్, ఏఎస్సై రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నర్సంపేట రూరల్ : యువత ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని టౌన్ సీఐ సుంకరి రవికుమార్, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ షాలిని కోరారు. మండలంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన సర్వీస్, వరంగల్ నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ పోలీస్ కమిషనరేట్, నర్సంపేట పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈనెల 11 నుంచి 17 వరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత ప్రమాదాలను నివారించేలా చైతన్యవంతం కావాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల వల్ల పలు కుటుంబాలు తీవ్ర వేదనకు గురయ్యాయని తెలిపారు. వాహనాన్ని నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంవీఐ స్వర్ణలత, ఎస్సై రాజ్‌కుమార్, కళాశాల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ఏఓ సురేశ్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పవన్ కుమారి పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచేలా 'చెకుముకి'



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న లింగారెడ్డి, టీచర్లు

పర్వతగిరి: విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంచేలా జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో చెకుముకి –2023 సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి కోరారు. మండలంలోని ఏనుగల్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో చెకుముకి సైన్స్ సంబురాల వాల్‌పోస్టర్లను ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకునేలా చెకుముకి పోటీలు ఉపకరిస్తాయని తెలిపారు. వేదిక మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లో మూఢనమ్మకాలు తొలగించానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి సైన్స్ సంబురాలు దోహదపడతాయని చెప్పారు. ఈనెల 19న పాఠశాల స్థాయితో మొదలయ్యే సంబురాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 8, 9, 10వ తరగతుల విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును ఆయా పాఠశాలల్లో రాయాలని అన్ని పాఠశాలల యాజమాన్యాలను కోరారు. విజేతలకు ఈనెల 27న మండల స్థాయిలో పోటీ పరీక్ష ఉంటుందని, ఫిబ్రవరి 3న జిల్లా స్థాయి పోటీ పరీక్ష ఉంటుందని చెప్పారు. అలాగే ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీ పరీక్ష నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హైమావతి, స్కూల్ సైన్స్ కన్వీనర్ నర్సింహారావు, రాములు, సదయ్య, అశోక్, కుమారస్వామి, భారతి, ఫణికుమార్, జయ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలపై కఠిన నిర్ణయాలు తగదు



రాస్తారోకో చేస్తున్న డ్రైవర్లు, క్లీనర్లు

చెన్నారావుపేట: రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో బాధ్యులపై కఠిన నిర్ణయాలు తీసుకోవడం తగదని బస్సు డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పాశం మల్లికార్జున్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టం అమలును వ్యతిరేకిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సిద్ధార్థ గురుకుల పాఠశాల బస్సు డ్రైవర్లు, క్లీనర్లు గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడారు. బస్సులు ప్రమాదానికి గురైతే డ్రైవర్‌కు 10 ఏళ్ల జైలుశిక్ష, రూ.7 లక్షల జరిమానా విధించాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందుకోసం ప్రవేశపెట్టిన జీఓ నంబర్ 304ఏను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు లక్కరాజు, ప్రధాన కార్యదర్శి కనుగుల వేణు, నాయకులు టేకుల స్వామి, రమేశ్, ప్రశాంత్, అనిల్, స్వామి, వీరేందర్, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా 'చీర్స్'



సైకిళ్లు పంపిణీ చేస్తున్న అశోక్‌గౌడ్, మధురవాణి

చెన్నారావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చీర్స్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్, మధురవాణి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారు గురువారం సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాలకు రావడంలో సరైన రవాణా సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు తోడ్పాటు అందించేలా సైకిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆకుల కీర్తి కుమార్, హిమబిందు, అశోక్‌గౌడ్, శిల్ప, సంపత్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి



నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వర్ధన్నపేట: మండల కేంద్రంలో, గ్రామాల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆ సంఘం నాయకులు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉప్పరపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఏబీవీపీ నాయకులు అజయ్, శశాంక్, రాజు, హెచ్‌ఎం వేణు, ఉపాధ్యాయులు ఉషారాణి, శ్రీదేవి, లింగమూర్తి, విజయ్, రాజు, అరుణదేవి, వీరస్వామి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి ఫ్రీజర్ అందజేత

రాయపర్తి: మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన మహ్మద్ హుస్సేన్ జ్ఞాపకార్థం ఆయన కొడుకులు అబూబకర్, అబ్దుల్ కలాం, అబ్దుల్ ఖదీర్, అక్బర్ ఫ్రీజర్ (శవపేటిక) అందజేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కుక్కల భాస్కర్‌కు శవపేటికను గురువారం అప్పగించారు. హుస్సేన్ కొడుకులను సర్పంచ్, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో బెల్లి పెద్దాపురం, ఉల్లెంగుల సుధాకర్, చెల్లోజు రమేశ్, మహ్మద్ యాకూబ్, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.